

మిగతా 2లో

## క్రీడాలతో ఆరోగ్యం...




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

బుధవారం 12 నవంబర్ 2025 | పేజీలు : 10




## పత్తి, ధాన్యం కొనుగోలు
# వేగవంతం చేయాలి



- పుల్కల్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్.
- సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్.
- పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలి.
- సింగూర్ సాంఘిక సంక్షేమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్.
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

మిగతా 2లో




## చెరుకు రైతుకు మద్దతు ధర
# అందేలా చూడాలి

- చక్కెర కర్మాగారాలను అధునికరించాలి
- చెరుకు హార్వెస్టింగ్ కోసం ప్రత్యేక ప్రణాళికల రూపొందించాలి
- హార్వెస్టింగ్ అయిన చెరుకు వెంటనే ఫ్యాక్టరీ కి చేర్చి తూకం వేసేలా చూడాలి
- మద్దతు ధర, రవాణాచార్జిల విషయంలో రైతులు కంపెనీలు ఎవరు నష్టపోకుండా చూడాలి
- యంత్రాల ద్వారా నరికే చెరుకు సహేతుకంగా ఉండాలి





## ఐకెపి సెంటర్ నిర్వాహకులపై
# రైతులు గరంగరం

- ప్రతి సంవత్సరం తరుగు పేరుతో మోసపోతున్నం
- రైస్ మిల్లర్లతో ఐకెపి నిర్వాహకుల కుమ్మక్కు!
- దళారీ వ్యవస్థను మించి ఐకెపి సెంటర్ నిర్వాహకుల దోపిడీ
- పభుత్వ ఆధీనంలోని కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు 4-5కిలోల తరుగు దోపిడీ
- గ్రామ రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి నిర్ణయం తీసుకుంటామని ఏపిఎం హామీ..
- ఐకెపి కొనుగోలు కేంద్రంపై రైతులు జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు నేపథ్యంలో..విచారణకు ఆదేశించిన కలెక్టర్
- సెంటర్ విజిట్ చేసిన అధికారులను న్యాయం చేయాలంటూ నిలదీసిన రైతులు

మిగతా 2లో

**అందోలు, నవంబర్11, (ప్రజాజ్యోతి):**తరుగు పేరుతో రైతులను నిలవు దోపిడీ చేస్తున్న ఐకెపి సెంటర్ నిర్వాహకులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంటర్ నిర్వహణలో తరుగు దోపిడీ ఆరోపణల నేపథ్యంలో విచారణకు వచ్చిన అధికారులను రైతులు నిలదీశారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం కన్సాన్ పల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలులో జరుగుతున్న అవకతవకలపై సోమవారం జిల్లా ప్రజావాణిలో రైతు పుట్ల రమేష్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కలెక్టర్ విచారణకు ఆదేశించగా మంగళవారం మండల సమాఖ్య అధికారులు ఏపీఎం దేవేందర్, సిసి సతీష్ లు సెంటర్ విజిట్ చేసి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## ఐకెపి సెంటర్ నిర్వాహకులపై రైతులు గరంగరం

**అందోలు, నవంబర్11, (ప్రజాజ్యోతి):**తరుగు పేరుతో రైతులను నిలువు దోపిడీ చేస్తున్న ఐకెపి సెంటర్ నిర్వాహకులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంటర్ నిర్వహణలో తరుగు దోపిడీ ఆరోపణల నేపథ్యంలో విచారణకు వచ్చిన అధికారులను రైతులు నిలదీశారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం కన్సాన్ పల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలులో జరుగుతున్న అవకతవకలపై సోమవారం జిల్లా ప్రజావాణిలో రైతు పుట్ల రమేష్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కలెక్టర్ విచారణకు ఆదేశించగా మంగళవారం మండల సమాఖ్య అధికారులు ఏపీఎం దేవేందర్, సిసి సతీష్ లు సెంటర్ విజిట్ చేసి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సెంటర్ వద్దకు వచ్చిన అధికారులతో రైతులు తమ గోడు వినిపించారు. మండలంలో ఎక్కడా లేనివిధంగా కేవలం తమ గ్రామంలోని ఐకెపి సెంటర్ లోనే షాట్ ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రం వద్ద ప్రతీ బస్తా 42 కిలోలుగా తూకం వేస్తున్నారు. అంటే దాదాపు ప్రతి బస్తాకు కిలోన్నర తరుగు ఇస్తున్నామని, ఆ లెక్కన క్వింటాకు 4-5 కిలోల తరుగు పోతుందని, కింటాకు నాలుగు కిలోల తరుగు ఇచ్చిన తర్వాత కూడా షాట్ పేరుతో రైస్ మిల్లుల్లో మళ్లీ తరుగు తీయడం పట్ల రైతులు సెంటర్ నిర్వాహకులపై తమ అసహనాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల ఐకెపి కొనుగోలు కేంద్రం ప్రారంభం సందర్భంగా గ్రామ సభలో రైతులందరి సమక్షంలో ప్రతి బస్తా 42 కిలోలుగా తూకం వేయాలని, ఇదే విషయమై సెంటర్ నిర్వాహకులను రైతులు ప్రశ్నించగా ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో నీ వద్ద మిల్లు వాళ్ళు తీసుకోరు కొన్ని సంచులు కోత విధించక తప్పదు అంటూ మాట్లాడడం తమను కలిచి వేసిందని ఇదే సమస్యను జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి వేదికగా తెలియజేశామన్నారు. ఐకెపి సెంటర్ నిర్వాహకుల నుంచి ఎదురైతున్న ఇబ్బందులను పేర్కొంటూ రైతులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ప్రావీణ్య విచారణకు ఆదేశించగా మండల సమాఖ్య అధికారులు మంగళవారం కన్సాన్ పల్లి ఐకెపి సెంటర్ సందర్శించి రైతులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. ఐకెపి సెంటర్ లో తరుగు పేరుతో జరుగుతున్న మోసాన్ని రైతులు వివరించి చెప్పారు. తరుగు పేరుతో రైతులను నిలువు దోపిడీ చేస్తున్న సెంటర్ నిర్వాహకులను మార్చాలంటూ పట్టు పట్టారు. గ్రామ రైతులతో గ్రామంలో రేపు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సెంటర్ ధాన్యాన్ని అమ్ముకున్న రైతులకు డబ్బులు అందలేదో పూర్తి వివరాలతో తమను సంప్రదిస్తే విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేస్తామని ఏపిఎం దేవేందర్ సిసి సతీష్ లు తెలిపారు.

## క్రీడాలతో ఆరోగ్యం...

### టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**కొండాపూర్ ప్రజా జ్యోతి** క్రీడాలతో ఆరోగ్యం సాధ్యం అన్నారు తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మంగళవారం తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా నిర్మల జగ్గారెడ్డి హాజరైనారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ముందుకు వెళ్ళాలి అన్నారు. క్రీడకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా ప్రాధాన్యం ఉంటుంది అన్నారు. విద్యార్థులు ఫోన్ కు దూరంగా ఉండడం వల్ల చదువు పై శ్రద్ధ పెరుగుతుంది అన్నారు. విద్యార్థులు చదువుకు క్రీడాలకు సమానమైన ప్రాధాన్యం ఇవ్వాలి అన్నారు ..ఈ కార్యక్రమం లో తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ అధ్యక్షుడు బంగారు కృష్ణ, తోపాజి అనంత కిషన్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, చింతల సాయి కుమార్, భాను ప్రసాద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**సంగారెడ్డి, నవంబర్ 11, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం కలెక్టర్ పి. ప్రావీణ్య మండల కేంద్రమైన పుల్కల్ లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం కు వచ్చిన ధాన్యం వివరాలు ఇప్పటివరకు తూకం వేసి మిల్లులకు పంపిన ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం కు వచ్చిన ధాన్యం సరైన తేమ శాతం ఉన్న ధాన్యం తూకం వేసి వెంటనే మిల్లులకు పంపించాలని సిబ్బందికి సూచించారు రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని హార్వెస్టర్ యజమానులతో సమావేశం నిర్వహించి ఆర్పిఎం ఎక్కువగా ఉంచి హార్వెస్టర్లు నడిపేలా అవగాహన కల్పించాలని తాసిల్దార్ కు సూచించారు. ఆర్పిఎం ఎక్కువగా ఉంచితే ధాన్యం లో తాలు రాదని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై హార్వెస్టర్ యజమానులకు రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులకు సూచించారు. అనంతరం గ్రామ శివారులోని కోదండ రామా ఇండస్ట్రీస్ లో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో పత్తి కొనుగోలు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు రైతులు కిసాన్ కపాస్ యాప్ స్లాట్ బుక్ చేసుకొని అందులో సూచించిన విధంగా నిర్ణీత సమయానికి సీసీఐ కొనుగోలు కేంద్రానికి పత్తిని తీసుకురావాలని సూచించారు.

**పదవ తరగతిలో శతశాతం ఫలితాలు సాధించాలి : కలెక్టర్ పి ప్రావీణ్య**

పుల్కల్ మండల పర్యటనలో భాగంగా సింగూరు లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను (బాలుర ) ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు . విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ పరీక్షలంటే ఉండే భయాన్ని తొలగించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని స్టోర్ రూమ్ను డైనింగ్ హాల్ను కిచెన్ షెడ్ ను పరిశీలించారు. నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బియ్యం సంచుల కింద బియ్యం తడవకుండా చెక్కలు వేసి వాటిపై బియ్యం సంచులు నిల్వ ఉంచాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలోని విద్యార్థుల కోసం వచ్చిన స్కూలు యూనిఫామ్ క్లాత్ ను వెంటనే పంపి యూనిఫామ్స్ కుట్టించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలల్లో తాగునీటి వసతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి అయినట్లు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం వేగవంతం చేయాలి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు .పుల్కల్ మండలం గొంగ్లూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిర ఇండ్లు కలెక్టర్ పరిశీలించారు. ఇండ్ల నిర్మాణం స్థాయినిబట్టి వెంట వెంటనే బిల్లులు మంజూరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండలానికి మంజూరైన ఇండ్లు ఇప్పటివరకు నిర్మాణం లో ఏ దశల్లో ఉన్నాయో అధికారులు అడిగితెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ ఆర్ డి ఓ పాండు, సంబంధిత శాఖల అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు రైతుకు మద్దతు ధర అందేలా చూడాలి

**సంగారెడ్డి , నవంబర్11, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** చెరుకు రైతుకు గిట్టుబాటు అయ్యేలా చక్కర కర్మాగారాల యజమాన్యాలు మద్దతు ధర నిర్ణయించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లో చక్కర కర్మాగారాల ప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు షుగర్ కేన్ ఇన్స్పెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి తదితరులతో కలిసి ప్రస్తుత సీజన్లో చెరుకు క్రషింగ్, మద్దతు ధర నిర్ణయించడంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ,రైతులు, కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులు నష్టపోకుండా కంపెనీ నష్టపోకుండా రైతుకు గిట్టుబాటు అయ్యేలా మద్దతు ధర చెల్లించాలని రెండు రోజుల్లో మద్దతు ధరలతో పాటు రవాణాచార్జీల నిర్ణయం కూడా కంపెనీలు ప్రకటించాలని ఈ సందర్భంగా కంపెనీల ప్రతినిధులకు సూచించారు.

చక్కర ఫ్యాక్టరీల యజమాన్యాలు ఫ్యాక్టరీల యజమాన్యాలు తమ జోన్ పరిధి నాన్ జోన్ పరిధి రైతుల పట్ల వ్యత్యాసం చూపకుండా అధిక ధరను ప్రకటించాలన్నారు.

చెరుకు యంత్రాల ద్వారా చెరుకు హార్వెస్టింగ్ చేసే రైతులకు తరువు శాతాన్ని నిబంధనల మేరకు తీసుకోవాలన్నారు రైతుకు రైతుకు మధ్య వ్యత్యాసాన్ని చూపడం సరికాదన్నారు వ్యవసాయ అధికారుల సహాయంతో సహాయ చేరుకు కమిషనర్ పర్యవేక్షించి ఎటువంటి వ్యత్యాసాలు లేకుండా రైతులందరికీ మద్దతు ధర అందేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.

కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి మాట్లాడుతూ.... రైతులకు అందాల్సిన రవాణా ప్రోత్సాహాన్ని విత్తన ప్రోత్సాహాలను ప్రతి రైతుకు అందించాలని ఫ్యాక్టరీల యజమాన్యాలకు సూచించారు.

జహీరాబాద్ మొగుడంపల్లి మండలాలకు చెందిన రైతులకు కూడా అందాల్సిన రైతులను వెంటనే ఇవ్వాలని ఫ్యాక్టరీల యజమాన్యాలను ఆదేశించారు.

ఫ్యాక్టరీలకు వచ్చిన చెరుకు 6 నుంచి 12 గంటల లోపు క్రషింగ్ జరిగేలా చూడాలని గణపతి ఫ్యాక్టరీ జోన్ కు సంబంధించి రైతులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత రైతుల చేరుకు క్రషింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చెరుకు రైతులకు సలహాలు సహకారాలు అందించేందుకు 24 గంటలు అందుబాటులో ఉండేలా ఒక ఫోన్ మొబైల్ నెంబర్ను అందుబాటులో ఉంచాలని కంపెనీల యాజమాన్యాలను ఆదేశించారు. అవసరమైతే వ్యవసాయ అధికారుల సహాయం తీసుకొని హార్వెస్టర్ యజమానులతో సమావేశం నిర్వహించి ఒకరోజు ఒక గ్రామంలో హార్వెస్టింగ్ జరిగితే ఆ గ్రామానికి సంబంధించిన చెరుకు మొత్తం 6 నుంచి 12 గంటల లోపు క్రషింగ్ జరిగేలా పక్కా ప్రణాళికను రూపొందించుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. చక్కెర ఫ్యాక్టరీల యజమాన్యాలు రెండు రోజుల్లో వారి యొక్క నిర్ణయాన్ని సహేతుకంగా రైతులకు లాభదాయకంగా ఉండేలా ప్రకటించాలని కలెక్టర్ సూచించారు ఈ సమావేశంలో ఫ్యాక్టరీల ప్రతినిధులు కృష్ణమోహన్, యుగంధర్, వెంగల్ రెడ్డి రవీందర్ రెడ్డి గోపి చక్కర శాఖకు సంబంధించి శ్రీనివాస్ రెడ్డి,నారాయణ, శివప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యుటిఎఫ్ మండల మహాసభ



కల్హేర్. 11. నవంబర్ ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని పలు మండలాలకు అనువైన కేంద్రంగా ప్రాంతం నారాయణఖేడ్ లో తెలంగాణ యుటిఎఫ్ మండల మహాసభలను తేది: నవంబర్ 12న బుధవారం సాయంత్రం ఐదు గంటలకు ఉన్నందున మండలంలో పనిచేసే ఉపాధ్యాయులు టీఎస్ యుటిఎఫ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై మహాసభ విజయవంతం చేయగలరని కోరనైనది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మరియు జిల్లా నాయకులు హాజరవుతున్నారు ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం చేసే టీఎస్ యుటిఎఫ్ సంఘాన్ని బలోపేతం చేయాల్సిందిగా మండల అధ్యక్షులు ఏసుదాస్.ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ నాయక్ కోరడం జరిగింది సంబంధిత సభ్యులు పాల్గొని సభను జయప్రదం చేయగలరని వినతి.

స్థలం, సమయం. : 5:00

## రాజీ మార్గమే రాజా మార్గం ..కంగ్టి సీఐ




సిర్గాపూర్ నవంబర్ 11(ప్రజాజ్యోతి): కంగ్టి /సిర్గాపూర్/కల్హేర్ సర్కిల్ పరిధిలోని కేసులు రాజీమార్గం ద్వారానే కేసులను పరిష్కరించుకోవాలని కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి కోరారు. ఈనెల 15న లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లోక్ అదాలత్ తో తక్కువ ఖర్చుతో నిరుపక్షాల అంగీకారంతో కేసులు సామరస్యపూర్వకంగా పరిష్కరించబడతాయని తెలిపారు. వివరాలకు స్థానిక పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు.

## ఎంపీ నిధులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు




పటాన్ చెరు/ప్రజాజ్యోతి గుమ్మడిదల మండలం రాంరెడ్డి బాయి గ్రామ పంచాయతీ పరిధిలో వీధి దీపాలు ఎక్కడ పనిచేయక పోవడంతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడ్డారు, ఈ విషయాన్ని జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సామల అంజిరెడ్డి,మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు దృష్టికి తీసుకెళ్లాడు, తక్షణమే స్పందించిన ఎంపీ రఘునందన్ రావు ఎంపీ నిధులతో గ్రామంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు,ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించినందుకు ఎంపీ రఘునందన్ రావుకు అంజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## నల్లవాగులో నీటిలో మునిగి వృద్ధురాలు మృతి



సిర్గాపూర్ నవంబర్ 11 (ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు (సుల్తానాబాద్) లో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి వృద్ధురాలు మృతి చెందింది. సిర్గాపూర్ ఎస్సై మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బొక్కస్గాంకు చెందిన మతిస్థిమితం లేని వడ్డే నాగమ్మ 74 సోమవారం సాయంత్రం పక్కనే ఉన్న నల్లవాగు డ్యాంలో స్నానం చేసేందుకు వెళ్లి, ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో మునిగింది. అయితే మంగళవారం మధ్యాహ్నం మృతదేహం నీటిపై తేలడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగ శవాన్ని వెలికి తీసి పోస్టు మార్టం కు పంపారు.

# భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, మహా విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి







కల్హేర్. 11. నవంబర్ ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం అన్ని మండల కేంద్రాలలోవాడ గ్రామాల్లో దేశ తొలి విద్యాశాఖ మంత్రి డాక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాడ గ్రామాల్లో దేశ తొలి విద్యాశాఖ మంత్రి డాక్టర్ మౌలానా అబ్బుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించడంజరిగింది. ఆనాడు స్వతంత్ర సమర శంఖం ఊదిన మొదటి వ్యక్తి నాటి తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ తో కలిసి స్వాతంత్ర ఉద్యమం సమరయుద్ధంలో పాల్గొన్న వ్యక్తి. విదేశాలలో బారిష్టర్గా ఉద్యోగాన్ని వదిలేసి తన స్వంత దేశం కొరకు సేవ చేయాలని ఉద్దేశంతో స్వతంత్ర సంగ్రామంలో పాల్గొన్న ఉద్యమకారుడు. విద్య అందరికీ అందే విధంగా విద్యా హక్కును ఒక చట్టంగా రూపొందించిన మహానుభావుడు. ప్రతి ఒక్కరికి సలహాలను సూచనలను మార్గాన్ని చూపే మార్గమే విద్య అని అలాంటి విద్యకు ప్రతి ఒక్కరు హక్కుదారులని. సమాజము దేశము గ్రామం ఇల్లు బాగుపడాలంటే మహిళకు మొదటి మెట్టు విద్యాని ఉదుఘాటించిన వ్యక్తి.కాబట్టి ప్రతి ఒక్కరు విద్యను అభ్యాసించాలని ఆకాంక్షించిన మహానుభావుడు డాక్టర్ అబ్దుల్ కలాం ఆజాద్ ఆయన జయంతిని నిర్వహించడం వలన నేటి యువతీ యువకులకు ఆయన దేశానికి చేసిన సేవలు గుర్తుంటాయని పలువురు ప్రస్తావించారు

**జిల్లా అదనపు కలెక్టర్ మాధురి**

సంగారెడ్డి , నవంబర్ 11 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ గారి జయంతి సందర్భంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ మాధురి హాజరై, మౌలానా ఆజాద్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు ఘనమైన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ... భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు ,మహా విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం నవంబర్ 11 న జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మాత్రమే కాకుండా విద్యారంగ అభివృద్ధికి కూడా విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన దూరదృష్టి ఫలితంగానే భారతదేశంలో విద్యా విస్తరణకు పునాదులు వేశారని, దేశ యువత ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి విశాలాక్షి, డి.ఆర్.ఓ పద్మజ రాణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్,లు కలెక్టరేట్ సిబ్బంది, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హాస్టల్ వర్కర్స్ పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

## హాస్టల్ వర్కర్ల వేతనాలు ఇవ్వకుంటే విధులు బహిష్కరణ

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్



జహీరాబాద్, నవంబర్ 11( ప్రజా జ్యోతి న్యూస్ ) పట్టణములోని ఎస్సీ డిపార్ట్మెంట్ కాలేజ్ హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్లకు 9 నెలలుగా వేతనాలు రాక అనేక అవస్థలు పడుతున్నారని, అయినా ప్రభుత్వం కార్మికులను పట్టించుకున్న పాపాపన పోలేదని, హాస్టల్ వర్కర్లకు వేతనాలు ఇవ్వని కాంట్రాక్టర్లను తక్షణమే తొలగించి కొత్త కాంట్రాక్టర్లను నియమించాలని లేదంటే ప్రభుత్వమే నేరుగా వేతనాలు ఇవ్వాలని జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం హాస్టల్ వర్కర్లకు వేతనాలు ఇవ్వాలని కోరుతూ ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ కి సిఐటీయూ అధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ 9 నెలలుగా వేతనాలు రాకుండా కార్మికులను మోసం చేస్తూ పెద్ద ఎత్తున కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ను తొలగించాలని ప్రభుత్వమే నేరుగా వేతనాలు ఇవ్వాలని ప్రతినెల వేతనం వచ్చేలా చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని, అవసరమైతే విధులను కూడా బహిష్కరణ చేస్తామని అన్నారు. స్పందించిన ఆర్డీవో కలెక్టర్ కి పంపిస్తామని అన్నారు. కార్మికులు గోపాల్, సంగీత, పద్మ, సుమలత పాల్గొన్నారు.

# నేడు అలియాబాద్‌లో పంచాయతీ భవన శంకుస్థాపన.

## ముఖ్య అతిథి టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని అలియా బాద్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవన శంకుస్థాపన కార్యక్రమం ఉదయం 10 గంటలకు ఉంటుందని ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు మంగళవారం ప్రకటనలు తెలిపారు. కొండాపూర్ సొసైటీ కేంద్రంలో వడ్ల కొనుగోలు ప్రారం భం చేయడం జరుగుతుందన్న అలాగే గొల్లపల్లి సొసైటీ కేంద్రంలో వడ్లు కొనుగోలు ప్రారంభం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథి టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి హాజరు కావడం జరుగుతుంది అని తెలిపారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అందరూ హాజరుకావాలని తెలిపారు.

# రైతన్న నేస్తం లో భాగంగా వరి పంటపై క్షేత్ర దినోత్సవం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్11** కౌడిపల్లి మండలంలోని తునికి గ్రామంలో నాణ్యమైన విత్తనము -రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ శాఖ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో వరి పంటపై క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి శాస్త్రవేత్త కే. రాహుల్ విశ్వకర్మ వరి పంటకి సంబంధించి MTU - 1010 రకాన్ని పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో శాస్త్రవేత్త రైతులతో మాట్లాడుతూ ఈ నాణ్యమైన విత్తనంతో పంటలు సమృద్ధిగా పండించి తద్వారా దేశ సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని మహోత్తర లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ప్రతి మండలంలో ప్రతి రెవెన్యూ గ్రామానికి విత్తన కిట్లు అందజేయడం జరిగింది అన్నారు. అలాగే రైతులకు అవసరమైన సూచనలు మరియు సమస్యలకు సత్వరమే పరిష్కారం లభిస్తుంది అని తెలిపారు. వరి పంటలో రైతులకు వివరించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వి. పుణ్యవతి మాట్లాడుతూ ఈ విత్తనాన్ని ఒక రైతు నుండి మరొక రైతులకు ఇవ్వడం ద్వారా మంచి లాభాలు మరియు నాణ్యమైన విత్తనాన్ని పొందవచ్చు అని తెలిపారు. మండల మానిటరింగ్ అధికారి డా.అరుణ శ్రీ మాట్లాడుతూ ఈ విత్తనాన్ని సురక్షితమైన ప్రదేశంలో నిల్వ చేసుకొని వచ్చే సీజన్ కి వాడవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జే.స్వప్న , వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.నరేందర్, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం యంగ్ ప్రొఫెషనల్ - 1 ఎస్. శ్రీకాంత్, గ్రామ రైతులు కొర్ర శ్రీను, వి.రాములు,పద్మ కిష్టయ్య, ఆల్మాయిపేట శ్రీనివాస్,దొంతుల రాములు, రమావాత్ పఖీర, పోచాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరులో ఘనంగా విద్యా ధినోత్సవ వేడుకలు






**జహీరాబాద్, నవంబర్ 11( ప్రజా జ్యోతి న్యూస్ )** కొల్లూరులో "జనని ఫౌండేషన్" అధ్వర్యంలో ఎంపీపీస్ పాఠశాల నందు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నీ నిర్వహించి "జనని ఫౌండేషన్" అధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు ఐడి కార్డులు మరియు పరీక్ష పాడ్ లు పంపిణీ చేసారు, "జననీ ఫౌండేషన్ అధ్యక్షులు చింతలగట్టు శివరాజ్ మట్లాడుతూ జాతీయ విద్యా దినోత్సవాన్నీ మొట్ట మొదటిసారిగా నవంబర్ 11-2008 సంవత్సరంలో ప్రారంబించారు. ఈ కార్యక్రమం భారతదేశ ప్రభుత్వం మొదటి విద్యాశాఖ మంత్రులుగా ఎన్నుకోబడిన మౌలానా అబ్దుల్ కలాం అజాద్ జయంతి సందర్భంగా నిర్వ హించాలని నిర్ణయించారు. ఇలాంటి కార్యక్రమాలా వల్ల గ్రామాల స్థాయిలో విధార్థులకు, విద్యార్థుల తల్లితండ్రులకు విద్యా పైనా అవగాహన కల్పిస్థూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఇట్టి కార్యక్రమానికి ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ క్రాంతి, ఎంఈఓ శ్రీనివాస్ ముఖ్య అతిధులుగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమములో మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్, పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సింలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డప్పూరు సంగమేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, సంగ్రామం పాటిల్, మారుతీ రావు పాటిల్, రాజు స్వామి, శ్రీకాంత్ రెడ్డి, రాఘవేందర్, డాక్టర్ జాన్ శ్రీకాంత్, దేవపుత్ర, నవీన్ పాటిల్, ఎం విష్ణు, రాంపూర్ ప్రకాష్, సుభాష్, వీరన్న పాటిల్, ఫకృద్దిన్, కృష్ణ, ఆశీర్వాదం, సి మొగులప్ప, బాలప్ప, నర్సప్ప, సి ప్రకాష్, హరి, సంగమేష్, లక్ష్మణ్, కాశి, సంగన్న, దేవదాస్, నర్సింలు గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు గ్రామస్థులు, విద్యార్థులు పాలుగొన్నారు.

# 42% శాతం రిజర్వేషన్ సాధనకై ధర్మ దీక్ష

## బిసి లకు రాజకీయ విద్య ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజెర్వేషన్ లు అమలి బీసీ జేఏసీ సంఘ నాయకులు




**సంగారెడ్డి, నవంబర్ 11, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :- బి సి రిజర్వేషన్ ల బిల్లు ను వెంటనే ఆమోదం తెలుపలని, 42% శాతం బి సి రిజర్వేషన్ లను చట్ట బద్ధత కల్పించాలని కోరుతూ బీసీ జే ఎ సి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగ మంగళవారం సంగారెడ్డి జిల్లాబీసీ జే ఏ సి చైర్మన్ ప్రభు గౌడ్ ఆధ్వర్యంలో ధర్మ దీక్ష నిర్వహించారు. ఇట్టి దీక్ష కార్యక్రమనికి బీసీ బహుజన సంఘాలు మద్దతు ప్రకటించి దీక్ష లో పాల్గొన్నాయి. బీసీ సంఘాల జేఏసీ నాయకులు పాల్గొని ఈ ధర్మదీక్ష కార్యక్రమంలో ప్రసంగించారు. బీసీలకు 42 శాతం కల్పించేంతవరకు తమ పోరాటం పురుష కొనసాగుతుందని వాళ్ళు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సంగారెడ్డి బీసీ జే ఏ సి ఆధ్వర్యంలో 42 % శాతం రిజెర్వేషన్ సాధనకై ధర్మ దీక్ష. పాల్గొన్న వివిధ బీసీ బహుజన సంఘాలు. బిసి లకు రాజకీయ విద్య ఉద్యోగ రంగాల్లో ల్లో 42 శాతం రిజెర్వేషన్ లు అమలు చేయాలని, 42% శాతం బీ సీ రిజర్వేషన్ లను 9 వ షెడ్యూల్ లో చేర్చాలి,తెలంగాణా అసెంబ్లీ ఆమోదం తెలిపిన 42% శాతం బి సి రిజర్వేషన్ ల బిల్లు ను వెంటనే ఆమోదం తెలుపలని, 42% శాతం బి సి రిజర్వేషన్ లను చట్ట బద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇట్టి దీక్ష కార్యక్రమనికి బీసీ బహుజన సంఘాలు మద్దతు ప్రకటించి దీక్ష లో పాల్గొన్నాయి.

ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్న టీపీ జే ఏ సి నాయకులు బీసీ జే ఏ సి ముఖ్య సలహాదారులు వై అశోక్ కుమార్ కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ లను 9 వ షెడ్యూల్ లో చేర్చి చట్ట బద్ధత కల్పించాలని అన్నారు. జేఏసీ చైర్మన్ ప్రభు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు 56% ఉన్నారని ప్రభుత్వమే చెబుతున్న వారికి 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి అభ్యంతరం ఏమిటని వారు ప్రశ్నించారు. బీసీ హక్కులు సాధించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బిసి సంగం జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ పాటలు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు తమ పోరాటం కొనసాగుతుందని బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లు ఇతరులకు వాటా కల్పించడం సమన్యాయం కాదన్నారు . బీసీల వాటా బీసీలకు ఇవ్వాలనైన డిమాండ్ చేశారు. ఇట్టి దీక్ష కు మద్దతు ప్రకటించిన బహుజన సంఘాల నాయకులు అనంతయ్య జి మల్లయ్య లు మాట్లాడుతూ బి సి ల ఐక్య పోరాటం ద్వారా రిజర్వేషన్ లను సాదించాలి అని బీసీ ల న్యాయ మై న డిమాండ్ ల కొరకు మా సంపూర్ణ మద్దత్తు ఉంటుంది అని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో బీసీ జే ఏ సి వర్కింగ్ చైర్మన్ గోకుల్ కృష్ణ, వైస్ చైర్మన్ శ్రీధర్ మహేంద్ర కన్వీనర్ లు కుమ్మరి సాయిలు, కోప్పేరా వెంకట హరి హార కిషన్ మీడియా ప్రతినిధి మహేష్ కుమార్ , కో కన్వీనర్ లు మానస, మంగమ్మ, శృతి, వీరమని, శ్యామల నిర్మల, మంజుల, న్యాయవాది డి. నారాయణ, సురేందర్, సుదర్శన్ గౌడ్ సుధాకర్, కొండల్, వివిధ బీసీ కుల సంఘాల నాయకులు వడ్డే లింగయ్య, రాందాస్, అంబదాస్ తాంద్ర రాజు, సుమన్, బిక్షపతి,జై పాల్, దత్తత్రి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మన్నాన్పల్లి పాఠశాల, రేషన్ షాపు ఆకస్మిక తనిఖీ

### విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన తాసిల్దార్ అశోక్






**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మన్నాన్పల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను,రేషన్ షాపును కొండాపూర్ తాసిల్దార్ అశోక్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు పరిశీలించి ఉపాధ్యాయులతో పాఠశాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతోపాటు భోజనం చేస్తూ మధ్యాహ్నం భోజనం ఎలా వస్తుందని విద్యార్థులను అడిగారు. తాసిల్దార్ అనంతరం గ్రామంలో ఉన్న రేషన్ షాపును తనిఖీ చేసి ప్రభుత్వం పంపించేసిన బ్యాగులో లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న టీచర్ల కొరతకై మండల విద్య అధికారితో మాట్లాడడం జరిగిందని అన్నారు. అలాగే అంగన్వాడీ సెంటర్ తెరవకపోవడంతో అడిగి వివరాలు తెలుసుకున్నారు రేషన్ లబ్ధిదారులకు నాణ్యమైన మంచి సన్న బియ్యం పంపిణీ చేయాలని రేషన్ డీలర్కు సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్.ఐ రాజు పాఠశాల ఉపాధ్యాయ బృందం, మాజీ ఉపసర్పంచ్ మల్లేశం, డీలర్ గోపాల్ రెడ్డి, గొల్లపల్లి సొసైటీ డైరెక్టర్ మొగులయ్య, నాయకులు యాదయ్య, బందయ్య,రాజు, పరమేశ్వర్,పోచయ్య, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రజాసేవలో ప్రవీణ్ ముదిరాజ్

## -వెండి కోల్ గ్రామంలో సొంత డబ్బులతో సీసీ కెమెరాల ఏర్పాటు
## -సమస్య ఏదైనా పరిష్కారమే ధ్యేయంగా ముందుకు









**అందోలు, నవంబర్11 (ప్రజాజ్యోతి):** తాను నమ్మిన సిద్ధాంతం కోసం తనను నమ్మిన వారి కోసం, గ్రామ అభివృద్ధి కోసం తలబడి నిలబడే తత్వం ప్రవీణ్ ముదిరాజ్ ది. సమస్య ఏదైనా పరిష్కార దిశగా ప్రయత్నం తనది. అందోలు నియోజకవర్గ పరిధిలోని చౌటకూర్ మండలం వెండికొల్ గ్రామానికి చెందిన యువనాయకుడు ప్రవీణ్ ముదిరాజ్ ప్రజాసేవలో దూసుకు పోతున్నాడు. తన దృష్టికి ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి కృషి చేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ గ్రామస్తుల ఆదరభిమానాలు చురగొంటున్నాడు. బిజెపి మండల అధ్యక్షుడిగా పార్టీలో తన బాధ్యతను మెప్పించి, మండల పార్టీ అధ్యక్షులుగా రెండోసారి బాధ్యతలు చేపట్టాడు. గ్రామంలో మంచి పనులు చేస్తూ తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. ఇటీవల గ్రామంలో జరిగిన దొంగతనాల విషయమై గ్రామాన్ని జోగిపేట సిఐ అనిల్ కుమార్ సందర్శించిన సందర్భం గా దాతలు ఎవరైనా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని సిఐ కోరడం తో స్వయంగా తానే ముందుకు వచ్చి ప్రవీణ్ ముదిరాజ్ రూ.40 వేలు విలువ చేసే సీసీ కెమెరాలు గ్రామంలో ఏర్పాటు చేయించా డు. గ్రామ భద్రత కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల గ్రామ చావిడి, చౌరస్తాల వద్ద సిమెంట్ బెంచీలు వేయించాడు. గ్రామంలో రోడ్డు బాలేకుంటే మొరంపోసి గుంతలు పూడిపించాడు. గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక కృషి చేశాడు. ఇలా సమస్య ఏదైనా పరిష్కార సారధిగా నిలుస్తున్నాడు. గ్రామ అభివృద్ధి పట్ల ప్రత్యేక చొరవ చూపిస్తూ ప్రవీణ్ ముదిరాజ్ ఈ తరానికి కొత్త నాయకుడిగా తనను తాను పరిచయం చేసుకుంటూ యువతకు ఆదర్శం గా నిలుస్తూ ముందుకు సాగుతున్నాడు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే యువ నాయకుడు రాజకీయాల్లోకి రావడం గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# కాముని పెద్ద చెరువులో కల్హేర్ ఎంపీడీవో మహేష్ ఆధ్వర్యంలో చేపవు పిల్లలు వదలడం జరిగింది

## ఎం.పీ ఓ.శ్రీనివాస్



**కల్హే ర్. 11. నవంబర్ నవంబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ గ్రామానికి చెందిన కాముని పెద్ద చెరువు లో మత్స్య సహకార సంఘం అభివృద్ధి, చేపల పెంపకం ద్వారా స్థానిక మత్స్య కార్మికులకు పని దినములు కల్పించినట్లు. అదే విధంగా స్థానిక కార్మికులకు పని కల్పించినట్లు అవుతుందని పలు రకం ల చేపల పిల్లలను మండలానికి చెందిన ప్రతి చెరువులో కొర్రమీను. బొచ్చ బంగారు తీగ. రావుట. వంటి రకముల చేప పిల్లలను వదలవడం జరిగిందని ఎంపీడీవో మహేష్ తెలిపారు. చేపలు వదిలే కార్యక్రమంలో ఎం.పీ. ఓ.శ్రీనివాస్. కల్హే ర్ పంచాయతీ కార్యదర్శి కృష్ణ చారి.మత్స్య కార సంఘము సభ్యుల ఆధ్వర్యములో చేప పిల్లలు వదలడము జరిగింది. చేప పిల్లలు వదలడం ద్వారా మత్స్య కార్మికులకు ఉపాధి కలుగుతుందని మత్స్య కార్మికులు ప్రభుత్వానికి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.